GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 15-11-2024 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# అవును... సాయి గోకుల్ డెవలపర్స్

# అక్రమ లే అవుట్




## 2005 లో లే ఔట్ కు పంచాయితీ పర్మిషన్ ఇవ్వలేదు

## అప్పట్లోనే లే ఔట్ కూల్చి వేసిన పంచాయతీ అధికారులు

**2020 లోను మరోసారి లే ఔట్ లోని హద్దు రాళ్ల కూల్చివేత**

**నెర్రపల్లి పంచాయతీ కార్యదర్శి వీణా**


**క్రైమ్ మిర్రర్ కథనాలకు స్పందించిన డి.ఎల్.పి.ఓ... సాయి గోకుల్ డెవలపర్స్ లేఅవుట్ సందర్శన**

**సాయి గోకుల్ డెవలపర్స్ ప్రభుత్వ భూమిని కబ్జా చేసినట్లుగా నిర్ధారించిన రెవిన్యూ అధికారులు**



2లో

( క్రైమ్ మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి ): ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని నెర్రపల్లి గ్రామం సర్వే నంబర్ 131 లో ఏర్పాటుచేసిన సాయి గోకుల్ డెవలపర్స్ లే ఔట్, అక్రమ లేఔటేనని పంచాయతీ కార్యదర్శి వీణా స్పష్టం చేసింది. 2005లో ఈ లేఔట్ కు పంచాయతీ నుంచి ఎటువంటి పర్మిషన్ ఇవ్వలేదని, 2005లో అనుమతులు లేని కారణంగా లేఅవుట్ హద్దురాళ్లను కూల్చివేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే 2020 లోను ఈ లేఔట్ హద్దురాళ్లను మరోసారి కూల్చి వేయడం జరిగిందని తెలిపారు. నెర్రెపల్లి సర్వేనెంబర్ 128, 129, 130, 131లలోని 9.25 ఎకరాలలో సాయి గోకుల్ డెవలపర్స్ యాజమాన్యం ఎటువంటి అనుమతులు లేకుండానే లే ఔట్ ఏర్పాటు చేయడమే కాకుండా, 15 గుంటల ప్రభుత్వ భూమిని కబ్జా చేసినట్లుగా క్రైమ్ మిర్రలు దినపత్రిక తన వరుస కథనాల ద్వారా వెలుగులోకి తెచ్చింది.



Fri Nov 08 2024 8:06:54 AM

Registration & Stamps Department
Government of Telangana

STATEMENT OF ENCUMBRANCE ON PROPERTY

Application Number: 428482 Statement Number: 174631918

Having searched for a statement giving particulars of registered acts and encumbrances if any, in respect of the under mentioned property **VILLAGE: 1534010, Plot Number:,185,186,187,202,203,204, SURVEY Number: ,131/^C/1,131/^C1/1,131/^D3/1,131/^D3/1/1,131^D1/^B,131^D2/^B,131^C/1/1,131^D1/^A,131^C1/1/1,131^D2/^A,, Bounded by NORTH: PLOT NO.184 & 205, SOUTH: PLOT NOS.188 & 201, EAST: 30FT.WIDE ROAD, WEST: 25FT.WIDE ROAD**

Search has been made in **Book 1** and in the indexes relating to **41** years from **01-01-1983** to **07-11-2024** for acts and encumbrances affecting the said property, and that on such search the following acts and encumbrances appear.

| Sl. No. | Description of the Property | Registration Date Execution Date Presentation Date | Nature of Deed Market Value Consideration Value | Name of Parties Executant (EX) & Claimants (CL) | Vol/Pg No. CD No. Doct No./Year [Schedule No.] SRO |
|---|---|---|---|---|---|
| 1/2 | VILL/COL: NARREPALLE/NERRAPALLY W-B: 0-1 SURVEY: 131/^C/1 131/^C1/1 131/^D3/1 131/^D3/1/1 131^D1/^B 131^D2/^B 131^C/1/1 131^D1/^A 131^C1/1/1 131^D2/^A PLOT: 185 186 187 202 203 204 EXTENT: 990SQ.Yds Boundaries: [N]: PLOT NO.184 AND 205 [S] PLOT NOS.188 & 201 [E]: 30FT.WIDE ROAD [W]: 25FT.WIDE ROAD Link Doct: 383/2020 of SRO 1503 | (R) 17-06-2023 (E) 16-06-2023 (P) 17-06-2023 | 0101 Sale Deed Mkt.Value:Rs. 2079000 Cons.Value:Rs. 2079000 | 1.(CL)BODDU MALLA REDDY 2.(EX)EDARA RANGA RAO | 0/0 8435/2023 [1] of SRO IBRAHIMPATNAM(1503) |
| 2/2 | VILL/COL: NARREPALLE/NARREPALLE W-B: 0-0 SURVEY: 131/^C1 131/^C1/1 131/^D3/1 EXTENT: 80 Guntas BUILT: 0SQ. FT Boundaries: [N]: VILLAGE BOUNDARY [S] LAND OF BODDU BAL REDDY AND B. VENKAT REDDY [E]: LAND OF GUDLA LAXMAIAH [W]: VILLAGE BOUNDARY | (R) 06-01-2020 (E) 06-01-2020 (P) 06-01-2020 | 0101 Sale Deed Mkt.Value:Rs. 600000 Cons.Value:Rs. 600000 | 1.(EX)BODDU MALLA REDDY 2.(CL)EDARA RANGA RAO 3.(EX)BODDU VENKAT REDDY 4.(EX)R SWAROOPA | 0/0 383/2020 [1] of SRO IBRAHIMPATNAM(1503) |


Note


1. This Report is for Information only.
2. Boundaries, Extent and Built Up are not used in electronic search, they are meant for registering officer for selecting or deselecting for the search results.
3. The encumbrances shown in the Encumbrance are those discovered with reference to the description of properties furnished by the applicants at the time of Registration.
4. All efforts are made for accuracy of data. However in case of any conflict, original data shall prevail.
5. In case system responds by "Data Not Found", for confirmation approach SRO concern.
6. Result: '2 out of 2 are included in the statement.'

# అవును... సాయి గోకుల్ డెవలపర్స్

# అక్రమ లే అవుటే




**(మొదటి పేజీ తరువాయి)**


క్రైమ్ మిర్రర్ కథనాలకు స్పందించిన ఇబ్రహీంపట్నం మండల తహసిల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ యంత్రాంగం సర్వే నిర్వహించి 5 గంటల ప్రభుత్వ భూమిని కబ్జా చేసినట్లుగా నిర్ధారించి హద్దురాళ్ళను పాతారు. త్వరలోనే ఆ స్థలంలో సూచిక బోర్డును కూడా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఇక పంచాయితీ పర్మిషన్ తోనే లే ఔట్ ఏర్పాటు చేశామని సాయి గోకుల్ డెవలపర్స్ యాజమాన్యం చెబుతున్న మాటలన్నీ శుద్ధ అబద్ధాలేనని క్రైమ్ మీరు దినపత్రిక తన వార్తా కథనంలో పేర్కొన్నది అక్షర సత్యమేనని నెర్రపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి వీణ పరోక్షంగా ధ్రువీకరించారు. క్రైమ్ మిర్రర్ వార్త కథనానికి స్పందించిన డి ఎల్ పి ఓ, సాయి గోకుల్ డెవలపర్స్ యాజమాన్యం ఏర్పాటు చేసిన లే ఔట్ ను గురువారం పరిశీలించింది. ఈ లేఔట్ రికార్డులను తెప్పించుకుని పరిశీలించడమే కాకుండా, హెచ్ఎండిఏ కు ఎల్ ఆర్ ఎస్ ఫీజులు చెల్లించారా?, లేదా?? అన్నది పరిశీలించి ఒక వేళ చెల్లించి ఉండకపోతే హద్దురాళ్ళను కూల్చి వేస్తామని ప్రకటించారు.

**ప్లాట్లు కొనుగోలు చేసిన సామాన్యుల గతేమిటి?**

నెర్రపల్లి లో సాయి గోకుల్ డెవలపర్స్ యాజమాన్యం ఏర్పాటు చేసిన 9.25 ఎకరాల లే ఔట్, అక్రమ లే అవుట్ అని తేలడంతో ఈ వెంచర్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన సామాన్యుల పరిస్థితి ఏమిటన్న ప్రశ్న తలెత్తుతుంది. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారు తమ భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఈ వెంచర్ లో ఎంతోమంది సాయి గోకుల్ డెవలపర్స్ యాజమాన్యం, ఏజెంట్ చెప్పిన మాటలు విశ్వసించి ప్లాట్లను కొనుగోలు చేశారు. ఇప్పుడు వారుఈ లే ఔట్ కు పంచాయతీ పర్మిషన్ కూడా లేదని తెలుసు నెత్తి నోరు బాదుకుంటున్నారు

**నిఘా వ్యవస్థ నిద్రిస్తే క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది..**





Fri Nov 08 2024 8:06:54 AM

Registration & Stamps Department
Government of Telangana

STATEMENT OF ENCUMBRANCE ON PROPERTY

Application Number: 428482 Statement Number: 174631918


Having searched for a statement giving particulars of registered acts and encumbrances if any, in respect of the under mentioned property **VILLAGE: 1534010, Plot Number:,185,186,187,202,203,204, SURVEY Number: ,131/^C/1,131/^C1/1,131/^D3/1,131/^D3/1/1,131^D1/^B,131^D2/^B,131^C/1/1,131^D1/^A,131^C1/1/1,131^D2/^A,, Bounded by NORTH: PLOT NO.184 & 205, SOUTH: PLOT NOS.188 & 201, EAST: 30FT.WIDE ROAD, WEST: 25FT.WIDE ROAD**

Search has been made in **Book 1** and in the indexes relating to **41** years from **01-01-1983** to **07-11-2024** for acts and encumbrances affecting the said property, and that on such search the following acts and encumbrances appear.

| Sl. No. | Description of the Property | Registration Date Execution Date Presentation Date | Nature of Deed Market Value Consideration Value | Name of Parties Executant (EX) & Claimants (CL) | Vol/Pg No. CD No. Doct No./Year [Schedule No.] SRO |
|---|---|---|---|---|---|
| 1/2 | VILL/COL: NARREPALLE/NERRAPALLY W-B: 0-1 SURVEY: 131/^C/1 131/^C1/1 131/^D3/1 131/^D3/1/1 131^D1/^B 131^D2/^B 131^C/1/1 131^D1/^A 131^C1/1/1 131^D2/^A PLOT: 185 186 187 202 203 204 EXTENT: 990SQ.Yds Boundaries: [N]: PLOT NO.184 AND 205 [S] PLOT NOS.188 & 201 [E]: 30FT.WIDE ROAD [W]: 25FT.WIDE ROAD Link Doct: 383/2020 of SRO 1503 | (R) 17-06-2023 (E) 16-06-2023 (P) 17-06-2023 | 0101 Sale Deed Mkt.Value:Rs. 2079000 Cons.Value:Rs. 2079000 | 1.(CL)BODDU MALLA REDDY 2.(EX)EDARA RANGA RAO | 0/0 8435/2023 [1] of SRO IBRAHIMPATNAM(1503) |
| 2/2 | VILL/COL: NARREPALLE/NARREPALLE W-B: 0-0 SURVEY: 131/^C1 131/^C1/1 131/^D3/1 EXTENT: 80 Guntas BUILT: 0SQ. FT Boundaries: [N]: VILLAGE BOUNDARY [S] LAND OF BODDU BAL REDDY AND B. VENKAT REDDY [E]: LAND OF GUDLA LAXMAIAH [W]: VILLAGE BOUNDARY | (R) 06-01-2020 (E) 06-01-2020 (P) 06-01-2020 | 0101 Sale Deed Mkt.Value:Rs. 600000 Cons.Value:Rs. 600000 | 1.(EX)BODDU MALLA REDDY 2.(CL)EDARA RANGA RAO 3.(EX)BODDU VENKAT REDDY 4.(EX)R SWAROOPA | 0/0 383/2020 [1] of SRO IBRAHIMPATNAM(1503) |

Note

1. This Report is for Information only.
2. Boundaries, Extent and Built Up are not used in electronic search, they are meant for registering officer for selecting or deselecting for the search results.
3. The encumbrances shown in the Encumbrance are those discovered with reference to the description of properties furnished by the applicants at the time of Registration.
4. All efforts are made for accuracy of data. However in case of any conflict, original data shall prevail.
5. In case system responds by "Data Not Found", for confirmation approach SRO concern.
6. Result: '2 out of 2 are included in the statement.'


Fri Nov 08 2024 8:04:17 AM

Registration & Stamps Department
Government of Telangana

STATEMENT OF ENCUMBRANCE ON PROPERTY

Application Number: 428240 Statement Number: 174631688

Having searched for a statement giving particulars of registered acts and encumbrances if any, in respect of the under mentioned property **VILLAGE: 1534010, Plot Number:,183,184,205,206, SURVEY Number: ,131/^C/1,131/^C1/1,131/^D3/1,131/^D3/1/1,131^D1/^B,131^D2/^B,131^C/1/1,131^D1/^A,131^C1/1/1,131^D2/^A,, Bounded by NORTH: 30FT.WIDE ROAD, SOUTH: PLOT NOS.185 & 204, EAST: 30FT.WIDE ROAD, WEST: 25FT.WIDE ROAD**

Search has been made in **Book 1** and in the indexes relating to **41** years from **01-01-1983** to **07-11-2024** for acts and encumbrances affecting the said property, and that on such search the following acts and encumbrances appear.

| Sl. No. | Description of the Property | Registration Date Execution Date Presentation Date | Nature of Deed Market Value Consideration Value | Name of Parties Executant (EX) & Claimants (CL) | Vol/Pg No. CD No. Doct No./Year [Schedule No.] SRO |
|---|---|---|---|---|---|
| 1/2 | VILL/COL: NARREPALLE/NERRAPALLY W-B: 0-1 SURVEY: 131/^C/1 131/^C1/1 131/^D3/1 131/^D3/1/1 131^D1/^B 131^D2/^B 131^C/1/1 131^D1/^A 131^C1/1/1 131^D2/^A PLOT: 183 184 205 206 EXTENT: 941SQ.Yds Boundaries: [N]: 30FT.WIDE ROAD [S] PLOT NOS.185 & 204 [E]: 30FT.WIDE ROAD [W]: 25FT.WIDE ROAD Link Doct: 383/2020 of SRO 1503 | (R) 17-06-2023 (E) 16-06-2023 (P) 17-06-2023 | 0101 Sale Deed Mkt.Value:Rs. 1976100 Cons.Value:Rs. 1977000 | 1.(EX)EDARA RANGA RAO 2.(CL)BODDU VENKAT REDDY | 0/0 8432/2023 [1] of SRO IBRAHIMPATNAM(1503) |
| 2/2 | VILL/COL: NARREPALLE/NARREPALLE W-B: 0-0 SURVEY: 131/^C1 131/^C1/1 131/^D3/1 EXTENT: 80 Guntas BUILT: 0SQ. FT Boundaries: [N]: VILLAGE BOUNDARY [S] LAND OF BODDU BAL REDDY AND B. VENKAT REDDY [E]: LAND OF GUDLA LAXMAIAH [W]: VILLAGE BOUNDARY | (R) 06-01-2020 (E) 06-01-2020 (P) 06-01-2020 | 0101 Sale Deed Mkt.Value:Rs. 600000 Cons.Value:Rs. 600000 | 1.(EX)BODDU MALLA REDDY 2.(CL)EDARA RANGA RAO 3.(EX)BODDU VENKAT REDDY 4.(EX)R SWAROOPA | 0/0 383/2020 [1] of SRO IBRAHIMPATNAM(1503) |

Note

1. This Report is for Information only.
2. Boundaries, Extent and Built Up are not used in electronic search, they are meant for registering officer for selecting or deselecting for the search results.
3. The encumbrances shown in the Encumbrance are those discovered with reference to the description of properties furnished by the applicants at the time of Registration.
4. All efforts are made for accuracy of data. However in case of any conflict, original data shall prevail.
5. In case system responds by "Data Not Found", for confirmation approach SRO concern.
6. Result: '2 out of 2 are included in the statement.'

## ఘనంగా జరిగిన 'చిల్డ్రన్స్ డే వేడుకలు

▸▸ ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు

▸▸ ఉత్తమ విద్యార్థులకు ఘనంగా సత్కారం



క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్: మహాదేవ్ పూర్ మండల కేంద్రంలోని రైసింగ్ స్టార్ పాఠశాల మరియూ సూరారం గ్రామంలోని లిటిల్ ఛాలెంజర్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో ప్రతి పండగలను సాంప్రదాయంగా నిర్వహిస్తూ మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలకు ఆదర్శనంగా నిలిచి మండలంలోనే అత్యున్నత పేరు ప్రఖ్యతలు సంపాదించుకున్నారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా మండల కేంద్రంలోని రైజింగ్ స్టార్ మరియూ సూరారం లిటిల్ చాలెంజర్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో పిల్లల వేషాదారణ చూపులకు ఆకర్షనీయంగా ఉంది, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలల్లో ప్రసంగం, వ్యాసరచన, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు పాఠశాల యాజమాన్యం (కరస్పాండెంట్ మంజుల)అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కారాస్పాండెంట్ మంజుల మాట్లాడుతు బాల్యం అనేది వినోదం మరియు ఆటల సంతోషకరమైన సమయం. చిన్నచిన్న విషయాల్లో ఉత్సాహం కనిపించే సమయం. ప్రతి ఒక్కరి జీవితంలో ప్రత్యేక సమయం. ప్రతి ఒక్కరి అభివృద్ధి కాలం. భవిష్యత్తు కోసం మన వ్యక్తిత్వాన్ని రూపొందిస్తుంది. చెడ్డ రోజులలో, మనం చిన్ననాటి నుండి మంచి జ్ఞాపకాలను తరచుగా గుర్తుంచుకుంటాము మరియు అవి మనల్ని ఉల్లాసపరుస్తాయి అని అన్నారు.

## పేద విద్యార్థులకు చేయూత

▸▸ విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నుల పంపిణీ

నారాయణపేట, క్రైమ్ మిర్రర్:పేద విద్యార్థులను ఆదుకునేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ కృషి చేస్తుందని భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, సుదర్శన్ రెడ్డి అన్నారు. భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేటలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్ వాడి పాఠశాల, తదితర పాఠశాలల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను అందజేయడం జరిగిందని తెలిపారు. భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించి వారికి విద్యాబుద్ధులను నేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పేదలకు చేయూతనిచ్చేందుకు తమ సంస్థ ఎనలేని కృషి చేస్తుందని వారు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బాలాజీ, నరసింహ, శివరాజ్, శ్రీనివాస్, హనుమంతు, సంతోష్, గోపాల్, అధిక సంఖ్యలో సభ్యులు, స్థానికులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## దేశ్ ముఖ్ ఇంటికి మాజీ మంత్రి హరీష్ రావు..

మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి దేశ్ ముఖ్ తండ్రి గత కొద్ది రోజుల క్రితం అనారోగ్య కారణంగా మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి హరీష్ రావు దేశ్ ముఖ్ ను పరామర్శించడానికి బుధవారం వారి స్వగ్రామం అయిన మర్రిగూడకు వచ్చారు.. పొనుగోటి అంజన్ రావు చిత్ర పటానికి ఆయన పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పొనుగోటి దేశ్ ముఖ్ కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధైర్యం చెప్పారు. అనంతరం స్థానిక వద్ద కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. ప్రజలకు నకిలీ హామీలిచ్చి మోసం చేస్తూ బయటి దేశాలు తిరుగుతున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎంపిపి మెండు మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగన్, మండల అధ్యక్షులు శంకర్, నల్ల యాదయ్య, నాయకులు పందుల యాదయ్య, బాలం నర్సింహ, ఊరిపక్క నాగేష్, సంతోష్ యాదవ్, పగడాల రఘు, తదితరులు ఉన్నారు..



## విద్యార్థులు చదువుతోపాటు తమకు నైపుణ్యం ఉన్న రంగంలో రాణించాలి: ప్రిన్సిపల్ శ్రీధర్

క్రైమ్ మిర్రర్, మల్కాజ్ గిరి : విద్యార్థులు చిన్నతనం నుండి చదువుతోపాటు తమకు నైపుణ్యం ఉన్న రంగంలో రాణించాలని ప్రొబెల్స్ గార్డెన్ పాఠశాల ప్రిన్సిపాల్ పి శ్రీధర్ పేర్కొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన క్రీడల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు గురువారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుని కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. తమ పాఠశాలలో చదువుతోపాటు విద్యార్థులకు క్రీడలు, సాంస్కృతిక పోటీలను నిర్వహించి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీస్తామన్నారు. క్రీడలలో గెలుపొందిన బద్దుల దివ్యాంక యాదవ్ కు ప్రిన్సిపల్ బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా నెహ్రూ జన్మదిన వేడుకలు

▸▸ విద్యార్థులే ఉపాధ్యాయులు అయినా వేళ

▸▸ ఘనంగా జరిగిన బాలల దినోత్సవ వేడుకలు



క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్: మహాదేవపూర్ మండలంలోని అంబట్ పల్లి గ్రామంలో జవహర్ లాల్ నెహ్రూ జన్మ దినోత్సవం సందర్భంగా బాలల దినోత్సవం లో భాగంగా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ, విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాజం మరియూ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాలు చల్ల మొండయ్యా మాట్లాడుతూ, బాలల దినోత్సవానికి భారతదేశంలో ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున పిల్లల హక్కులను, వారి విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు గురించి సవాళ్లను గుర్తించి, వారికి మంచి ప్రగతిని అందించాలనే ఆలోచనను ముందుకు తీసుకెళ్లడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని, ఒక వ్యవస్థ యొక్క మార్గదర్శకాలు, విధి విధానాలు, పనితీరు అర్థం చేసుకోవడానికి మరియు భవిష్యత్తులో ఒక వ్యవస్థని నడిపించేటువంటి విధానాన్ని అవగతం చేసుకోవడానికి స్వయం పరిపాలన దినోత్సవం ఉపయోగపడతాయని, అదేవిధంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించడం ద్వారా వారికి బోధన విధానము, తరగతి గది నిర్వహణ, పాఠశాల నిర్వహణ లాంటి విషయాలపైన అవగాహన వచ్చి ఒక వ్యవస్థను నడిపించడానికి దోహదం చేస్తాయి అని పేర్కొన్నారు.



# ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



**గుండాల క్రైమ్ మిర్రర్:** గుండాల మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు పూలమాలతో నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాలలోని గ్రంథాలయాన్ని విద్యార్థులు మామిడి తోరణాలతో బంతిపూలతో అందంగా అలంకరించి గ్రంథాలయం పట్ల విద్యార్థులకు ఉన్న ఆసక్తిని చాటారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటా పాట మాట సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గంధం చంద్రశేఖర మాట్లాడుతూ బాలల దినోత్సవం రోజున జ్ఞాన భాండాగారాలకు నిలయమైన గ్రంథాలయాన్ని అలంకరించుకోవడం పట్ల విద్యార్థులకు చదువుపై ఉన్న ఆసక్తికి సంతోషించి అభినందించారు. అలాగే భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొని అనంతరం భారతదేశ తొలి ప్రధాన మంత్రిగా దేశానికి ఎన్నో సేవలు అందించారు. ప్రధానంగా విద్యార్థులే దేశ భవిష్యత్ ఆశా కిరణాలనీ భావించి చిన్న పిల్లల్ని ఆప్యాయంగా పలకరించేవాడు. వారిని బాగా ప్రేమించే వారని దానికి గుర్తుగా పండిత్ జవహార్ నెహ్రూ జయంతిని జాతీయ బాలల దినోత్సవం గా జరుపుకుంటాం అని అతని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులందరూ కూడా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ నెహ్రూ కృషిని కొనియాడారు బాలల దినోత్సవానికి భారతదేశంలో ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది ఈ రోజున పిల్లల హక్కులను వారి విద్య ఆరోగ్యము భవిష్యత్తు గురించి సవాళ్లను గురించి వారికి మంచి ప్రగతిని అందించాలని ఆలోచనలను ముందుకు తీసుకెళ్లడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని అన్నారు.

# పిల్లలకు సంతోషకరమైన బాల్యాన్ని అందించాలి

**గుండాల క్రైమ్ మిర్రర్:** పిల్లలకు సంతోషకరమైన బాల్యాన్ని,ఆనందంగా గడిపే అవకాశాన్ని ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డి అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా గుండాల మండలంలోని సుద్దాల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశానికి హాజరై ప్రసంగించారు. పిల్లలు చేసే చిన్న చిన్న ప్రయత్నాలను మెచ్చుకోవడం వల్ల వారిలో ఆత్మ గౌరవం పెరిగి,నూతన ఆలోచనలకు స్ఫూర్తిసాయి అని ఆయన అన్నారు. తల్లిదండ్రులు, ఉపాద్యాయులు,విద్యార్థులతో స్నేహపూర్వక వాతావరణంలో మెలగాలని సూచించారు. ప్రతి నెల జరిగే తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశానికి హాజరై తమ పిల్లల ఎదుగుదల గురించి తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గడ్డమీద పాండరి, గుండాల మండల విద్యాధికారి, సుద్దాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. అగ్గిరాములు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

▸▸ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్

**క్రైమ్ మిర్రర్, వెంకటాపూర్(రామప్ప):** మండల కేంద్రంలో ఎమ్ ఎస్ పి, ఎమ్మార్పీఎస్, ఎమ్ ఎస్ ఎఫ్ మరియు అనుబంధ విభాగాల మండలస్థాయి సమావేశం గురువారం ఎమ్ ఎస్ పి మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడపాక శ్యాం మాదిగ అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ హాజరై మాట్లాడుతూ.. ఎస్సి వర్గీకరణపై కమిటీలు, కమిషన్ల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని, ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని నమ్మి టీచర్ ఉద్యోగ నియామకాల ద్వారా మోసపోయామని, నష్టం జరుగుతున్నా ఇంకా మౌనంగా ఉండడం న్యాయం కోసం ధర్మ యుద్ధాన్ని కొనసాగిస్తామని తమదైన శైలిలో స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించి ఎస్సి వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ జాతికి జరుగుతున్న నష్టాన్ని జాతికి వివరిస్తూ చైతన్యం చేస్తూ మాదిగ గూడాలు పల్లెలు ఉన్న మాదిగ యువత మాదిగ జాతి ప్రజలు అహర్నిశలు శ్రమించాలని, మందకృష్ణ మాదిగ అన్న జాతి భవిష్యత్తు కోసం తీసుకునే ఉద్యమ కార్యాచరణలో భాగస్వాములు చేయాలని అందుకు నూతన కమిటీలను నిర్మాణం చేయాలని, ఎమ్మార్పీఎస్, ఎమ్ ఎస్ ఎఫ్ అనుబంధ సంఘాల నూతన నిర్మాణాన్ని చైతన్యం చేస్తూ అన్ని గ్రామాలు వచ్చేలా మాదిగ యువతను సమీకరించి ఎమ్మార్పీఎస్ బలోపేతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నూతన నిర్మాణాన్ని చేపడుతున్నామని తమ దైన శైలిలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎస్ పి జాతీయ నాయకులు ఇరుగు పైడి, ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపల్లి శ్యామ్, ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పుల్లూరు కరుణాకర్, ఎమ్ ఈ ఎఫ్ మాదిగ ఉద్యోగుల సమైక్య ములుగు జిల్లా సమన్వయ కర్త నెమలి నరసయ్య, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు చింత కృష్ణ, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి ఈక జగ్గారావు, ఎమ్మార్పీఎస్ మండలాల అధ్యక్షుడు ఎనుగందుల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

**మండల కమిటీ ఎన్నిక**

అనంతరం వెంకటాపూర్ మండల కమిటీ ఎన్నిక నిర్వహించగా ఎమ్మార్పీఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులుగా మోరే లింగస్వామి, మండల అధికార ప్రతినిధిగా అల్లకొండ కుమార్, ఎమ్ ఎస్ పి మండల అధ్యక్షుడుగా దోమ్మటి రమేష్, ఎమ్ ఎస్ పి మండల కార్యదర్శిగా కరుణాకర్ ఎన్నికయ్యారు.

# గ్రీన్ వుడ్ పాఠశాలలో ఘనంగా చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్

▸▸ విద్యార్థులే ఉపాధ్యాయులు ▸▸ విద్యార్థుల భవిష్యతే మా లక్ష్యం : యాజమాన్యం

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్:** మహదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ జన్మ దినోత్సవం సందర్భంగా బాలల దినోత్సవం లో భాగంగా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ, విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, బాలల దినోత్సవానికి భారతదేశంలో ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున పిల్లల హక్కులను, వారి విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు గురించి సవాళ్లను గుర్తించి, వారికి మంచి ప్రగతిని అందించాలనే ఆలోచనను ముందుకు తీసుకెళ్లడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని, ఒక వ్యవస్థ యొక్క మార్గదర్శకాలు, విధి విధానాలు, పనితీరు అర్థం చేసుకోవడానికి మరియు భవిష్యత్తులో ఒక వ్యవస్థని నడిపించేటువంటి విధానాన్ని అవగతం చేసుకోవడానికి స్వయం పరిపాలన దినోత్సవం ఉపయోగపడతాయని, అదేవిధంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించడం ద్వారా వారికి బోధన విధానము, తరగతి గది నిర్వహణ, పాఠశాల నిర్వహణ లాంటి విషయాలపైన అవగాహన వచ్చి ఒక వ్యవస్థను



నడిపించడానికి దోహదం చేస్తాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారిగా బి.వైదిక్ సాయి, పాఠశాల కరస్పాండెంట్ గా ఎస్. శివస్వరన్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పి. అక్షయ విధులు నిర్వర్తించారు. తదనంతరం ఉత్తమంగా బోధన చేసిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు చీర్ల శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ జె.రవి గారు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

**క్రైమ్ మిర్రర్, వెంకటాపూర్(రామప్ప):** దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజును పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని వేదవ్యాస ఉన్నత పాఠశాలలో 'బాలల దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోశాల వీరమల్లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. చదువు అంటే కేవలం పుస్తకాలు చదవడమే కాదని, ఆటలు, పాటలు, చిత్ర లేఖనం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు కూడా విద్యలో భాగమేనని అన్నారు. నేర్చుకోవడం అనేది ఎప్పుడు ఆగకూడదని అది తరగతి అయిన గ్రౌండ్ అయిన ప్రశ్నించేతత్వం ఉండాలని, ప్రతి అనుభవం ఒక పాఠం అని అన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్‌కు దూరంగా ఉండి పుస్తకానికి దగ్గర అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎస్.ఆర్. డిజి స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు



**కొండాపూర్ క్రైమ్ మిర్రర్:** బాలలా దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్.ఆర్. డిజి స్కూల్ జూబ్లీహిల్స్ మాదాపూర్ బ్రాంచ్ పాఠశాలలో వివిధ కార్యక్రమలతో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించచారు. అదే విధంగా నవంబర్ 10 నా జరిగిన జాతీయస్తాయి కరాటే పోటీలో జూబ్లీహిల్స్ విద్యార్థులు పాల్గొని కటాస్ విభాగం లో 44 పతకాలు సాధించి సత్తా చాటిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చిన్ని ప్రశాంసా పత్రాలు తో అభినందించింది స్ఫూర్తి నిచ్చారు. విద్యార్థులకు పోటీలో అవకాశం కాల్పించి వారికి ప్రత్సాహనిచ్చిన డిజిఎం అరుణా, జోనల్ ఇన్చార్జి సుచరిత, సీనియర్ కరాటే కోచ్ శిహన్ శ్రీకాంత్ లతో పాటు పోటీలు నిర్వహించి విద్యారదుల స్ఫూర్తి నింపిన వివర్స్ మార్షల్ ఆర్ట్స్, ఫౌండర్ డైరెక్టర్, చీఫ్ కోచ్ శిహన్ సి హచ్ వినోద్ కుమార్ లకు పి ఈ టి సచిన్ అభినందనలు తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ చిన్ని మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని వారిని అన్ని రంగాలలో ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా పశువైద్య శిబిరం

**గుండాల, క్రైమ్ మిర్రర్ నవంబర్ 14 :**గుండాల మండలంలోని వస్తా కొండూరు, పెద్దపడిశాల గ్రామంలో పశుసంవర్ధకశాఖ, పశు గణాబివృద్ధి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు సుమారు 462పశువులకు గాలికుంటు నివారణ టీకాలు మరియు 73 పశువులకి చుడి పరీక్షలు నిర్వహించి మందులని అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డా యాకుబ్, గోపాలమిత్ర సూపర్ వైజర్ భానుచందర్, పాలసంఘం చైర్మన్లు రణమల్ల మహేందర్,మటగజ్జ మహేష్,కడారి స్వామి, వెటర్నరీ అసిస్టెంట్ ప్రవీణ్, గోపాలమిత్రలు వంగూరి గోవింద్, కృష్ణ,శేఖర్, శ్రీను, నరేశ్, సోమశేఖర్ గ్రామ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు. పవన్, కళ్యాణ్ రాకేశ్ స్వామి మరియు తదితరులు పాల్గొన్నారు.





# ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

**▸▸ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్**





**క్రైమ్ మిర్రర్, వెంకటాపూర్(రామప్ప):** మండల కేంద్రంలో ఎమ్ ఎస్ పి, ఎమ్మార్పీఎస్, ఎమ్ ఎస్ ఎఫ్ మరియు అనుబంధ విభాగాల మండలస్థాయి సమావేశం గురువారం ఎమ్ ఎస్ పి మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడపాక శ్యాం మాదిగ అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ హాజరై మాట్లాడుతూ.. ఎస్సి వర్గీకరణపై కమిటీలు, కమిషన్ల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని, ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని నమ్మి టీచర్ ఉద్యోగ నియామకాల ద్వారా మోసపొయామని, నష్టం జరుగుతున్నా ఇంకా మౌనంగా ఉండడం న్యాయం కోసం ధర్మ యుద్ధాన్ని కొనసాగిస్తామని తమదైన శైలిలో స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించి ఎస్సి వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ జాతికి జరుగుతున్న నష్టాన్ని జాతికి వివరిస్తూ చైతన్యం చేస్తూ మాదిగ గూడాలు పల్లెలు ఉన్న మాదిగ యువత మాదిగ జాతి ప్రజలు అహర్నిశలు శ్రమించాలని, మందకృష్ణ మాదిగ అన్న జాతి భవిష్యత్తు కోసం తీసుకునే ఉద్యమ కార్యాచరణలో భాగస్వాములు చేయాలని అందుకు నూతన కమిటీలను నిర్మాణం చేయాలని, ఎమ్మార్పీఎస్, ఎమ్ ఎస్ ఎఫ్ అనుబంధ సంఘాల నూతన నిర్మాణాన్ని చైతన్యం చేస్తూ అన్ని గ్రామాలు వచ్చేలా మాదిగ యువతను సమీకరించి ఎమ్మార్పీఎస్ బలోపేతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నూతన నిర్మాణాన్ని చేపడుతున్నామని తమ దైన శైలిలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎస్ పి జాతీయ నాయకులు ఇరుగు పైడి, ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపల్లి శ్యామ్, ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పుల్లూరు కరుణాకర్, ఎమ్ ఈ ఎఫ్ మాదిగ ఉద్యోగుల సమైక్య ములుగు జిల్లా సమన్వయ కర్త నెమలి నరసయ్య, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు చింత కృష్ణ, తుడుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి ఈక జగ్గారావు, ఎమ్మార్పీఎస్ మండలాల అధ్యక్షుడు ఎనుగందుల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

**మండల కమిటీ ఎన్నిక**

వెంకటాపూర్ మండల కమిటీ ఎన్నిక నిర్వహించగా ఎమ్మార్పీఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులుగా మోరే లింగస్వామి, మండల అధికార ప్రతినిధిగా అల్లకొండ కుమార్, ఎమ్ ఎస్ పి మండల అధ్యక్షుడుగా దోమ్మటి రమేష్, ఎమ్ ఎస్ పి మండల కార్యదర్శిగా కరుణాకర్ ఎన్నికయ్యారు.

# డివిజన్ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి చేస్తున్న కృషి మరువలేనిది

**▸▸వైకుంఠధామం పనులు ప్రారంభించిన కాలనీవాసులు**



**క్రైమ్ మిర్రర్, మల్కాజ్ గిరి :** మౌలాలి డివిజన్ పరిధిలోని గాంధీ నగర్ లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చొరవతో 22 లక్షల రూపాయల వ్యయంతో వైకుంఠధామం అభివృద్ధి పనులను గురువారం డివిజన్ అధ్యక్షుడు వినోద్ యాదవ్ కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వినోద్ యాదవ్ మాట్లాడుతూ వైకుంఠధామం అభివృద్ధి కొరకు మైనంపల్లి ప్రత్యేక చొరవ చూపి దాదాపుగా 22 లక్షల ప్రభుత్వ ఫండ్ విడుదల చేయించారని తెలిపారు. డివిజన్ అభివృద్ధి కోసం ఎల్లప్పుడు మైనంపల్లి అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, ఫరూక్, షకీల్, ఫైజల్, అజయ్ చరణ్, రమేష్, సాయి వడ్డెర సంఘం పెద్దలు తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆయిల్ మల్లు, ఉపాధ్యక్షుడు గండికోట కుమార్, నర్సింగ్ రావు, భీమ్ రాజ్, అజయ్, రమేష్, నాగేశ్వరరావు, బాలరాజ్, రాజు సుధాకర్, అశోక్, శ్యామ్,మహేష్, రామ్ లక్ష్మి, ప్రకాష్, శంకర్, రాజు,

# జ్యోతి విద్యాలయ లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

**ఆడిపాడిన విద్యార్థులు, ఉపాధ్యాయురాళ్లు**




**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్:** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బి. హెచ్. ఈ. ఎల్ టౌన్ షిప్ లోని జ్యోతి విద్యాలయ హై స్కూల్ లో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించచారు. విద్యార్థులలు, ఉపాధ్యాయురాళ్లు ఆటాపాటలతో అలరించించారు. హిందీ ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థులు చక్కటి స్కిట్ లు ప్రదర్శించగా, టీచర్స్ విద్యార్థులతో పోటీపడి డ్యా న్సులు చేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరీ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని వారిని అన్ని రంగాలలో ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. చదువుతో పాటు ఇతర కార్యక్రమాలలో కూడా విద్యార్థులు రాణించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్, ఫాదర్ అంబ్రోస్ బెక్, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఉచిత వైద్య సేవలు

**గుండాల క్రైమ్ మిర్రర్ నవంబర్ 14:** గుండాల మండలంలోని సుద్దాల గ్రామంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం సేవలను గ్రామపంచాయతీ సెక్రటరీ మధు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నిహారిక డాక్టర్ శ్రీలేఖ మాట్లాడుతూ సుద్దాల గ్రామంలోని ప్రజలందరికీ ఉచిత వైద్యంతో పాటు ఉచితంగా మందులు కూడా అందించారు. ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సేవలు పేదలకు ఎంతగానో ఉపయోగపడతాయి అని అన్నారు.ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఉన్న వారికి ఆస్పత్రి వారే ఉచిత రవాణా సౌకర్యం కల్పించి ఆసుపత్రికి తీసుకెళ్లి అన్ని రకాల ఎక్స్రేలు,స్కానింగ్, రక్త, మల,మూత్ర పరీక్షలు, ఆపరేషన్లు ఉన్నా కూడా ఉచితంగా చేసి తిరిగి మళ్లీ వారిని వారి గ్రామంలోనే దింపడం జరుగుతుందని తెలిపారు.ఈ క్యాంపులో క్యాంప్ ఆర్గనైజర్ వెంకట్ మరియు దేవదాసు నర్సింగ్ సిబ్బంది సునీత,అభినందన్ గ్రామపంచాయతీ సెక్రటరీ మధు,గ్రామపంచాయతీ కారోబార్ గోపాల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు. హాస్పిటల్ కి సంబంధించిన ఉచిత సేవలు సాధారణ చికిత్స విభాగం,పిల్లలకు సంబంధించిన చికిత్స విభాగం,చర్మవ్యాధులు, సుఖ వ్యాధులు, మానసిక వ్యాధులు, చాతి వ్యాధులు ,శస్త్ర చికిత్సలు ,ఎముకలు, కీళ్లు, గర్భిణీ స్త్రీలకు,కంటి ,చెవి ,ముక్కు ,వ్యాధులకు ఉచిత సేవలు అందిస్తున్నట్లు తెలిపారు





ఈ సేవలు అర్హులైన అందరికీ ఉచితంగా అందిస్తున్నామని ఈ సేవలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# నిజ జీవితంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

▸▸ ప్రధానోపాధ్యాయుడు ఆనందరావు

**వాజేడు, క్రైమ్ మిర్రర్ న్యూస్:** విద్యార్థులు నిజ జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోయం ఆనందరావు అన్నారు. భారతదేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా గురువారం పాఠశాలలో బాలల దినోత్సవంతో పాటు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆనందరావు మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధాని నెహ్రూకి పిల్లలు అంటే అమితమైన ప్రేమని అందుకే ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని దేశంలో బాలల దినోత్సవం జరుపు కుంటున్నారని, నెహ్రూ భారతదేశ స్వాతంత్రం కోసం చేసిన కృషి స్వాతంత్రానంతరం దేశ ప్రధానిగా ఆయన చేసిన సేవలను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు నెహ్రూ లాంటి మహనీయుల జీవిత చరిత్రలను చదివి వారిని ఆదర్శంగా తీసుకొని ఉత్తమ పౌరులుగా మారి దేశాభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. స్వయం పరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులుగా ఒక రోజు అనుభవాన్ని గడించిన ఉపాధ్యాయ విద్యార్థులు నిజజీవితంలో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, పాఠశాలకు పుట్టిన ప్రాంతానికి మంచి పేరు తేవాలని ఆయన సూచించారు. అనంతరం స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాల



హెచ్ఎంగా పనిచేసిన భరత్ చంద్ర అధ్యక్షతన ఉపాధ్యాయులుగా బోధించిన విద్యార్థులచే సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తాము ఒకరోజు ఉపాధ్యాయులుగా పొందినటువంటి అనుభవాలను బోధనలో తాము ఎదుర్కొన్న ఒడిదుడుకులను తెలియజేశారు. ఇలా విద్యార్థులు అందరూ తమ ఒకరోజు బోధనలో ఉన్న అనుభవాలను తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులతో పంచుకున్నారు. స్వయం పరిపాలన దినోత్సవంలో న్యాయ నిర్ణేతలుగా ప్రభాకర్, శ్రీరంగం, రాజేష్ లు వ్యవహరించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా మహేష్, రాహుల్, మహేశ్వరిలను ఎంపిక చేసారు. ఆటల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు అందించిన బహుమతులను చూసి విద్యార్థులు చాలా సంతోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పొరిక స్వరూప్ సింగ్, సునావత్ శ్రీకాంత్, కంచు ప్రభాకర్, బొగ్గం కుమార్ బాబు, కోకిల శ్రీరంగం రాజ్యలక్ష్మి, రాజేష్ సిందే, వశ్యా, అమ్మాజీ రాణి, తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో డ్రాయింగ్ మరియు పెయింటింగ్ వర్క్ షాప్

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్:** మాదాపూర్ లోని శిల్పారామంలో ఉదయం సాహాయ ఫౌండేషన్ మరియు శిల్పారామా సంయుక్త నిర్వహణ లో శ్రీమతి అనిత నేతృత్వం లో స్కూల్ విద్యార్థులకి డ్రాయింగ్ మరియు పెయింటింగ్ వర్క్ షాప్ నిర్వహించారు వివిధ విద్య సంస్థల నుండి దాదాపుగా ఎనభై మంది చిన్నారులు డ్రాయింగ్ మరియు పెయింటింగ్ వర్క్ షాప్ లో పాల్గొన్నారు. పిల్లలందరికీ ప్రశంస పత్రాలు ఇచ్చి ప్రోత్సహించారు. సాయంత్రం కుమారి సాత్విక శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో



అలరించింది. కుండపై నృత్యం, దీపాంజలి, గణపతి కౌతం, బాల కనకయ్య, బ్రహ్మాంజలి, అష్టలక్ష్మి, గరుడ గమన, మొదలైన అంశాలను మోక్ష, సహస్ర, అశ్విని, జాగృతి, రోషిత, శాన్వి, జాహ్నవి, నియతి, హర్షిత మొదలైన వారు ప్రదర్శించారు. హెచ్ ఎస్ ఎల్ వి మండలి శ్రీమతి క్షమా గోయల్ వారి ఆధ్వర్యం లో చిన్నారులు వీధి నాటకం(నుక్కడ్ నాటక్) విద్య వ్యవస్థ మరియు రీల్ రియల్ అంశాల పై ప్రదర్శించారు.

## మల్కాజ్గిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి నా లక్ష్యం - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్, మల్కాజ్ గిరి:** ఎన్నికల సమయంలో మల్కాజ్గిరి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడమే తమ లక్ష్యమని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాల్ గూడా లో 17 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణం పనులను ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి గురువారం ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజ్గిరి నియోజకవర్గ అభివృద్ధి పార్టీలకు ప్రాంతాలకు అతీతంగా చేసి చూపిస్తానన్నారు. నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్న స్థానిక కార్పొరేటర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రాము యాదవ్ జిహెచ్ఎంసి ఏఈ దివ్య జ్యోతి మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దాపురంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు

▸▸ రోడ్డు ప్రమాదాల నివారణకు వెంకటాపూర్ పోలీసుల కృషి

**క్రైమ్ మిర్రర్, వెంకటాపూర్(రామప్ప):** రోడ్డు ప్రమాదాల నివారణకు వెంకటాపూర్ పోలీసులు కృషి చేస్తున్నారు. ములుగు జిల్లా ఎస్పీ శభరీష్ ఆదేశాల మేరకు ఈ నెల 12వ తేదీన భూపాలపల్లి జిల్లా వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దాపురం గ్రామంలో వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు గ్రామసభ ఏర్పాటు చేశారు. గ్రామసభ లో పాల్గొన్న గ్రామస్తులు తమ గ్రామంలోని ప్రధాన రహదారి పై నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్సై సతీష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎస్సై సతీష్ సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ క్రమంలో పెద్దాపురం గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం ఎస్సై సతీష్ తోపాటు పోలీసులు గురువారం పెద్దాపురం గ్రామానికి చేరుకొని గ్రామంలోని ప్రధాన రహదారి పై స్పీడ్ బ్రేకర్ల ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ తోపాటు పోలీసులకు పెద్దాపురం గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.





# ఎమ్మెస్పి, ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



**వాజేడు, క్రైమ్ మిర్రర్ న్యూస్:** ములుగు జిల్లా వాజేడు మండలకేంద్రంలోని ఎస్సీ హాస్టల్ నందు ఎమ్మెస్పి నూతన మండల కమిటీ ఎన్నిక కొరకై సమావేశాన్ని ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకుడు చెన్నం స్వామి మాదిగ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బుర్రి సతీష్ మాదిగ హాజరై మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ సంఘాలు ఉద్యమ కేంద్రాలుగా మారాలని, ఎస్సీ వర్గీకరణ శక్తులను కూకటి వేళ్లతో పెకిలించాలని, స్వార్థపూరిత మాలలు దొంద వైఖరి మానుకోవాలని, ఉమ్మడి రిజర్వేషన్లను జనాభా దమాషా ప్రకారం పంచుకుందామని, మాల మేధావులు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగతో చర్చకు రావాలని, మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో డిసెంబర్ 21న హలో మాదిగ...చలో హైదరాబాద్ అను నినాదంతో హైదరాబాద్ లో మాదిగల ధర్మ యుద్ధ మహాసభను నిర్వహిస్తున్నామని, మాదిగలందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం నూతన కమిటీలో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా చెన్నం స్వామి మాదిగను, అధికార ప్రతినిధిగా బలసపాటి స్వామి మాదిగలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పి ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపల్లి శ్యాంబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పుల్లూరు కరుణాకర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షుడు పేరాల బలరాం, ఏనుగదుల మొగిలి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ పట్టణంలో రేపు 15-11-2024 జరగబోయే కోదాడ నియోజకవర్గ మాదిగ సమ్మేళనం కార్యక్రమం ను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ కొండమీది గోవిందరావు



**కోదాడ నవంబర్ 14 (క్రైమ్ మిర్రర్):** ఈ మాదిగ సమ్మేళన కార్యక్రమానికి మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అలాగే ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా.పిడమర్తి రవి గారు హాజరవుతున్నారని , తెలంగాణ రాష్ట్ర మాదిగ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంటు కొండమీది గోవింద రావు గారు కోదాడ అంబేద్కర్ కాలనీలో జరిగినటువంటి మీడియా సమావేశంలో మాట్లాడటం జరిగింది.

**ఈ సందర్భంగా కొండమీద గోవిందరావు గారు మాట్లాడుతూ ...**

■ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ 59 ఉపకులాల్లో అత్యధిక జనాభా కలిగినటువంటి మాదిగలకు సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పు ప్రకారం ఏ,బి,సి,డి వర్గీకరణ లో భాగంగా %ా6:దీ7:జ1:ణ%1 శాతాలుగా రిజర్వేషన్ చేయడం వల్ల మాదిగలకు నష్టం జరుగుతుందని, ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా ఎక్కువ ఉంది కాబట్టి మాదిగలకు 7 శాతం రిజర్వేషన్ సరిపోదని, జనాభా ప్రకారం 12 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ నిమిత్తం తెలంగాణ రాష్ట్ర మాదిగలు ఏకం కావాలని , అందులోనే భాగంగా కోదాడ నియోజకవర్గంలోని మాదిగలు కూడా డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో ఉద్యమం చేయాలని మరియు , భారత రాజ్యాంగం ఎస్సీలకు కల్పించినటువంటి 15% రిజర్వేషన్లు అత్యధిక జనాభా కలిగినటువంటి మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించే దాకా పోరాడాలని పిలుపునిస్తూ రేపు కోదాడ నియోజకవర్గంలో జరిగే పోయే మాదిగల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరటం జరిగింది ఈ మీడియా సమావేశంలో మాదిగ జేఏసీ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు ముండ్లపాటి మాణిక్యం అలాగే మాదిగ జేఏసీ కోదాడ నియోజకవర్గ నాయకులు చింత కుమార్ మరియు మాదిగ జేఏసీ నాయకులు కుడుముల రవి, గోపి ,వేణు తదితరులు పాల్గొనడం జరిగింది...

# హెూలీ ఫ్యామిలీ స్కూల్ లో బాలల దినోత్సవం వేడుకలు

**కోదాడ: నవంబర్ 14(క్రైమ్ మిర్రర్):** కోదాడ పట్టణంలోని హెూలీ ఫ్యామిలీ స్కూల్ లో గురువారం పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మండల విద్యాశాఖ అధికారిగా, జిల్లా విద్యాశాఖ అధికారిగా తమ తమ బాధ్యతలను నిర్వహించటం జరిగింది. అంతే కాకుండా పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించటం జరిగింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో పి స్కూల్ కరస్పాండెంట్ ఆర్.సువర్ణబాబు, ప్రిన్సిపల్ డి.సైదులు యాదవ్, హైస్కూల్ ఇంఛార్జి టి. అంజయ్య డైరెక్టర్లు జి.నందకిషోర్,కె.చంద్రశేఖర్ పాల్గొని బాల్యం గొప్పతనాన్ని గురించి జవహర్ లాల్ నెహ్రూ గురించి విద్యార్థులకు వివరించటం జరిగింది. అంతేకాకుండా విద్యార్థులు తమ తమ అనుభవాలను అందరితో పంచుకోవటం జరిగింది.




# ఆర్థిక సహాయం అందజేత



**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన ఈరటి ఉషమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత- నరసింహ గౌడ్ పాల్గొని, ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం 5000 ఆర్థిక సాయం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి , పి ఎ సి ఎస్ చైర్మన్ ఏనుగు రఘుమ రెడ్డి , మాజీ సర్పంచ్ దేశ బోయిన మల్లమ్మ ,కార్యదర్శి చిరుగుని శ్రీశైలం యాదవ్, మాజీ అధ్యక్షులు చీమల వీరేశం యాదవ్, మాజీ వార్డ్ సభ్యులు అంశల సత్తయ్య, అంతటి శోభా-రాజు, కాటం సత్తయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశబోయిన మల్లేష్, అంశల శ్రవణ్ కుమార్, గోలి శంకరయ్య, దొండ యాదయ్య, గోలి నరేష్, గోలి సురేష్, గోలి అరవింద్, వెన్నపూసల శ్రీశైలం, నందిపాటి యాదయ్య, బైక్ అని స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం సందర్భంగా తల్లిదండ్రుల సమావేశం...

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్:** శేరిలింగంపల్లి మండల పరిధిలోని మాదాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో బాలల దినోత్సవం సందర్భంగా తల్లి దండ్రుల సమావేశం. నిర్వహించారు. ఈ సమావేశం లో పిల్లలకు గేయాలు, ఉపన్యాసు, వ్యాసరచన, చిత్ర లేఖన క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. పిల్లలు ప్రాజెక్టు పనులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఎ ఎ పి సి చైర్ పర్సన్ శాంతి పాలోనగా 'ప్రధాన్' స్వచ్ఛంద సేవాసంస్థ కల్పన, స్వీట్స్ పంపిణి చేయగా, అరోరా డైకుండ్ జ్యూయలరీ మహేష్ కేక్ కట్ చేసి పిల్లలకు చాక్లెట్లు పంపిణి చేయగా, హరిణి టి కేర్ ఆర్గనైజేషన్ వారితో పిల్లలకు ఆర్ట్ అర్జునేర్పించారు. చందూ యాదవ్ పిల్లలకూ కావాల్సిన ఏర్పాటు చేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు, పాధాయురాళ్లు సుధారాణి, బాలమణి, లక్ష్మి దేవి, రాజు గోపాక్ రెడ్డి, ప్రసాద్, ప్రేమకుమార్, సారిక నవ్య పాల్గొనగా టీచ్ ఫర్ చేంజ్ సురేష్ పాల్గొని పిల్లలకు బహుమతులు అందజేశారు.



# సూర్యాపేట జిల్లా నియోజకవర్గాల మండలాల కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు

**కోదాడ: నవంబర్ 14(క్రైమ్ మిర్రర్ :** సూర్యాపేట జిల్లా మండలాల వ్యాప్తంగా నూతన కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు వచ్చేనెల డిసెంబర్14,15,17,18 తేదీలలో జరుపబడనని అడక్ కమిటీ చైర్మన్ ఆర్.భూలోకరావు,జి. కర్తయ్య మరియు సభ్యులు ఒక ప్రకటన లో తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గం 14/12/2024:1)తుంగతుర్తి:ఉదయం8:00గంటలకు 2)తిరుమలగిరి :10:00గంటలకు 3)నాగారం :11:30 గంటలకు 4)మద్దిరాల :మధ్యాహ్నం 1:00,5)అరవపల్లి :2:30 గంటలకు 6)నూతనకల్ :4:00గంటలకు 15/12/2024 నాడుసూర్యాపేట నియోజకవర్గం 1)ఆత్మకూర్ :ఉదయం 8:00గంటలకు 2)చివ్వేంల :9:30,3)సూర్యాపేట :11:30 4)పెన్పడ్ :మధ్యాహ్నం 1:00 5)గరిడేపల్లి:3:00,6)నేరేడుచర్ల :4:007)పాలకీడు :6:00 17/12/2024 నాడు కోదాడ నియోజకవర్గం1)అనంతగిరి :ఉదయం 8:00గంటలకు 2)మోతె :9:303)నడిగూడెం:11:004) మునగాల :మధ్యాహ్నం 12:305)కోదాడ :2:30పీఎం6)చిలకూరు :4:30పీఎం18/12/2024 నాడు హుజుర్నగర్ నియోజకవర్గం 1)చింతలపాలెం :ఉదయం 8:00 గంటలకు 2)మేళ్లచెరువు :10:30 3)మట్టంపల్లి :మధ్యాహ్నం 12:30,4)హుజుర్నగర్ :3:00 గంటలకు నిర్వహిస్తామని ఆడహాక్ కమిటీ వారు ప్రకటనలోతెలిపారు.

# కంపును కట్టడి చేసే వారేరి...?

- పరిగి మున్సిపల్ పదో వార్డులో పారిశుద్ధ్య లోపం...!
- నిధులు ఉన్న వినియోగం సున్నా అన్నట్లు ఆ శాఖ అధికారుల తీరు...!
- సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తా...!
- మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య...!

**క్రైమ్ మిర్రర్ పరిగి/వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని అన్నట్లు తయారైంది వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపాలిటీలోని పలు కాలానీలా పరిస్థితి.అధికారుల నిర్లక్ష్యంతో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లడంతో బాటసారిలకు కాలనీవాసులకు,బాటసారులకు శాపంగా మారిందనే విమర్శలు వెలువెత్తుతున్నాయి.పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు తుంకుల గడ్డ సమీపంలో ఉన్న గురుకుల పాఠశాల ఆవరణ వద్ద చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతూ బాటసారులకు,కాలనీవాసులకు అనేక ఇబ్బందులు గురవుతున్న ఏ ఒక్కరు పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడుతున్నారు. పేరుకే మున్సిపాలిటీ పేరుకుపోతున్న చెత్తాచెదారం తీసే నాధుడు లేదని విమర్శలు చేస్తున్నారు.ప్రధాన రోడ్డు పక్కనే ఇలా చెత్త పేరుకపోవడం వాటీ పక్కనుండే నిత్యం ప్రజలు, వాహనాలు ప్రయాణించడం జరుగుతుంది.ఇదే కాలనీ

పక్కనే 10 మీటర్ల వ్యవధిలోనే ఆర్టిఓ, 20. మీటర్ల వ్యవధిలోనే ఎస్టి హాస్టల్ ఉన్న పట్టింపు లేనట్లు మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

**సమస్యపై పలుమార్లు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లా...**

**10వ వార్డు కౌన్సిలర్ జేపురుల శ్రీనివాస్..**

10వ వార్డులో ఉన్నటువంటి పరిశుద్ధ సమస్య గురించి,దానివల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీ,బాటసారుల సమస్య గురించి కమిషనర్,మున్సిపాలిటీ చైర్మన్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లాలని వారి నుండి సరైన స్పందన లేక పక్క మురుగు కాలువలు పనులు మొదలు పెట్టలేక పోతున్నామని వివరించారు .

**పనులు చేపట్టి సమస్య పరిష్కరిస్తాం...!**





**పరిగి కమిషన్ వెంకటయ్య...!**

10వ వార్డులో ఉన్నటువంటి పారిశుద్ధ సమస్యపై చర్యలు తీసుకొని పక్కా మురుగు కాలువలు నుంచి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని కమిషనర్ తెలిపారు.ఎప్పటికైనా మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని పదవ వార్డ్ లో పేరుకుపోయిన చెత్తను తొలగించి సమస్య తీర్చాలని కాలనీవాసులు, బాటసారులు కోరుతున్నారు.

# సింబియాసిస్ కళాశాల ముందు కార్మికుల ధర్నా



**క్రైమ్ మిర్రర్ నందిగామ:** నందిగామ మండలం మొదళ్ళగూడ గ్రామ శివారులోని సింబియాసిస్ కళాశాల ముందు గురువారం కార్మికులు ధర్నా నిర్వహించారు. తమకు వేతనాలు సరిగా ఇవ్వడం లేదు అంటూ ధర్నా నిర్వహించారు. ఈ సంధర్భంగా కార్మికులకు కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు.

# 450మైళ్లకు చేరిన అయ్యప్ప స్వాములు శబరిమల పాదయాత్ర



**క్రైమ్ మిర్రర్, నందిగామ:** నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి శబరిమలకు అంజి యాదవ్, రవి గురుస్వాముల ఆధ్వర్యంలో 8 మంది స్వాములతో ప్రారంభమైన మహా పాదయాత్ర బుద వారం గురువారం 450 కిలోమీటర్లు చేరుకున్నారు. నందిగామ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి ఈ నెల 3వ తేదీన ప్రారంభమైన ఈ పాదయాత్ర పలు రాష్టాల మీదుగా 10 రోజుల తర్వాత ఆంధ్ర ప్రదేశ్ చేరింది. అయ్యప్ప స్వామి శరణు ఘోష, భజనలు చేసుకుంటూ అయ్యప్ప స్వాములు పాదయాత్రలో ముందుకు సాగారు. డిసెంబర్ 4వ తేదీన శబరిమల చేరుకుంటామని అంజి యాదవ్ గురుస్వామి తెలిపారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో అంబటి శేఖర్, అక్షయ్ గుప్త, తుమ్మల అరుణ్, శేఖర్ యాదవ్, వినయ్, తదితరులు ఈ పాద యాత్రలో పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడిగా మల్లేశం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మల్లేశం ఎంపికయ్యారు. శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని సింగాపురం మల్లికార్జున ఫంక్షన్ హాల్లో గురువారం రోజున ఐఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు బుద్ధారం మురహరి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బుద్ధారం మురహరి మాట్లాడుతూ ఐఎన్టీయూసీ సంఘం కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుల జీతాలు ఎనిమిది నెలలు పెండింగ్ ఉండేవని, ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నప్పటికీ ఏజెన్సీలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. ఉద్యోగుల ఎనిమిది నెలల జీతం డబ్బులు ప్రభుత్వం ఏజెన్సీలకు తొమ్మిది కోట్లు మంజూరు చేసిన విషయం వెలుగులోకి వచ్చిందని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఐ.ఎన్టి.యు.సి సంఘాన్ని బలోపేతం చేయడానికి కమిటీలు వేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా అధ్యక్షురాలు శరణ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

